# తక్కెడ చిప్పలు

క్రనీసం యాభై ఏళ్ళుంటా యాయనకి నేనల్లంత దూరాన యెదురు పడగానే ప్రసన్నుడైపోయేడు. కాస్త దగ్గిరిసా వొస్తూవుండగానే వినయంతో గౌరవంతో ముద్దఅయిపోయేడు 'నమస్కారమండీ-' అన్నాడు కంగారు పడ్డాను....... వినయం చూపిస్తూ గౌరవం కనబరుస్తున్నాడు; ఏమిటి సంగతో అని తౌక్యం అయివుంటుంది. కారణం. ఏదో అవసరం వుండుంటుంది అని సమర్థించుకుని అంతలోనే ఆయన అవసరం తీర్చడం కోసం యెలాంటి త్యాగం–పోనీ వెలితి– పడవలసి వస్తుందోనని కొంచెం దిగులు పడ్డాను.

" నమస్కారం!" అన్నాను

"కులాసా అండి?"

"మరేనండి."

"ఊఁ–" అని దగ్గరసా వచ్చేడు. మరేమిటికబుర్లు- అన్న ధోరణి తెచ్చేసుకుని, "ఎందాకబయల్దేరేరు? అన్నాడు.

"అబ్బే ఊరికేనండి- ఏదో అలా వెళ్ళొద్దామని–"

"అంతేగదండి మరి?.... .కుర్రవాళ్ళు- తాపత్రయం తక్కువగా వున్నప్పుడే కాస్త అలావెళ్ళిరావడాలూ కబుర్లుచెప్పడాలూ–..........వేళాకోళం చేస్తూనేఏదోసమర్థిస్తున్నవాడిలా మెచ్చుకొంటన్న వాడిలా చిరునవ్వు తెచ్చుకొన్నాడు "ఏమంటారు?-, అన్నాడు.

ఆయనెవరో గుర్తురాలేదు. "కాఫీ తాగుదాం వొస్తారా?" అన్నాను; పక్కనున్న హొటలువేపు తలాడిస్తూ; పోనీ కాఫీ తాగేటప్పుడేనా కూపీలాగొచ్చునని.

"అబ్బెబ్బే, ఎందుకండీ! ఒస్తా.,. పనుంది " అంటూ ఆయన వెళ్ళదల్చుకున్నవేపు జరుగుతూ 'జడ్జీగారు బావున్నారా?' అన్నాడు.

"ఏజడ్జీగారూ?" అన్నాను ఎరధ్యానంగా.

భమిడిపాటి రామగోపాలం

"మనజడ్జీగారేనండీ- నారాయణ మూర్తిగారు! అన్నాడు చిరునవ్వుతో

ఆముక్కతో తెలిసిపోయిందతనెవరో........"ఆఁ(ఆఁ! మొన్నే ఉత్తరంకూడా వొచ్చిందఁడోయ్"

* * *

నారాయణ మూర్తిగారని ఆమధ్య వోజడ్జీగారు ఈవూరికి ట్రాన్స్‌ఫరై వొచ్చారు. ఆయనకీ నాకూ అసలు పరిచయం ఏర్పడ వలిసిందికాదు కాని ఆయనకి పెట్స్‌కలెక్షన్ హాబీ వుంది. అ- జంతు పక్షి సేకరణోద్యమంలో. నన్నాయన దృష్టికి తెచ్చింది, ఆయనవూరికి వొచ్చే ముందే ఆయన పోగొట్టుకున్న కుక్కకీ ఆయనకీవుండిన అనుబంధం. అకుక్క, ఆయన ఈవూరికి వచ్చేముందే కొద్దిగా జబ్బుపడ్డాదిట వెటర్నరీ డాక్టరుగారికి వొప్పచెప్పి సామాన్లు సంసారం తెచ్చేసుకుని యిక్కడ సద్దుమనీలోగానే సదరు కుక్క మోక్షంపొందిందని ఉత్తరం వొచ్చేసింది. విచారదినాలు వెళ్ళి వెళ్ళగానే జడ్జీగారు కుక్కలవేట ప్రారంభించేరు, ఈవూళ్ళో. ఆసందర్భంలో ఎవరో వారికి నన్ను గురించి చెప్పేరుట. మన్నాడే కబురొచ్చింది; వెళ్ళాను. కుక్కలు- వాటి జాతులు - పేర్లు- గుణాలు అయావిషయాలమీద సుదీర్ఘ చర్చల అనంతరం మనుష్యులం పరిచయం చేసుకున్నాం. తేలిందేమిటంటే- మొదట్లో- అదే, చాలాసంవత్సరాలక్రితం మా తాత గారూ వాళ్ళనాన్నగారు ఒకేవూళ్ళోవుండి ఒకేచెరువుకింద ఆయకట్టు భూమి దున్నించుకుని ఒకేవీధిలో కాపరాలుండేవాళ్ళుట. దానా దీనా జడ్జీగారు నాయందు బహుప్రసన్నులై 'మనంమనం వొక్కటి సుమాండి' అన్చెప్పి: 'అప్పుడప్పుడు మా ఇంటికి వస్తూవుండండేం-' అన్నారు. ఈయన, ఆ జడ్జీగారి కోర్టులో హెడ్డుగుమస్తా. అప్పుడు కూడా, అప్పుడప్పుడు కనబడ్డప్పుడు జడ్జీగారి పరిచయస్తుణ్ణి, బహుశా ఆత్మీయుణ్ణి కావచ్చునని నమస్కారాలు చేస్తూవుఁడేవాడు. చూసీ చూడగానే, ఆయన నమస్కారం చేసీ పద్ధతిచూడగానే- ఆయనెవరో స్ఫురించి జ్ఞాపకం రావలసిన పరిచయం.

* * *

సరే—

జడ్జీగారు వెళిపోయారు, మళ్ళా యీవూర్నించి కూడా ట్రాన్స్‌ఫరై

పోయి- ఆయన్తో మాకుక్కా వెళిపోయింది. అయినా నాకీ రంగనాధదాసుగారి నమస్కారాలుతప్పలేదు ఆయనపేరు నాకుతెలీదు. అదేఅయివుంటుందని వూహ.

ఒక్క విషయం మాత్రం తేలిపోయింది ఈరంగనాధదాసుకి నేనంటే ఇలాంటిగౌరవం వుండడానికి కారణం నాకుజడ్జీగారితో గలపరిచయమే- అవును! ఈయన ఆడిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాడు రేపుదేవుడు చాలామేలుచేసి మాసబ్ జడ్జీనారాయణ మూర్తిగారు కాస్తా జిల్లాజడ్జికావచ్చు. అప్పుడెప్పుడైనా ఈయన నాద్వారాపొందగల ఉపకారం ఏదేనా వుందేమో! లేకప్రస్తుతమే ఈవూర్నించి మరోచోటికి ట్రాన్స్‌ఫర్ లాంటి దేదైనాకావాలో! నాద్వారా అవుతుందని అనుకుంటున్నాడో- అధికారుల స్నేహితుల్ని గౌరవించి వారి మెప్పుసంపాదించడం కూడా వొకరకం ప్రపంచ మార్గంకదా జడ్జీగారు నాకేదో పరమమిత్రుడని అనుకుంటున్నట్టుంది; పాపం, పిచ్చివాడు! ఆయనగారు ఈవూర్నించి వెళ్ళిపోకముందే నన్నుమరిచిపోయి వుంటాడు. నేనిచ్చిన కుక్కద్వారా నన్నుజ్ఞాపకం చేసుకోగలడేమోగాని, అటువంటి పరిచయం ఏమంత గొప్పదని!

ఏమయితేనేం? ఈరంగనాధదాసుగారు, చిన్నవాణ్ణి ఆనైనా యిదనక, నేనెక్కడ ఎంతమందిలో కనబడ్డా పద్ధతిగా వినయంగా నమస్కారం చెప్పి జడ్జీగారు బావున్నారా అని అడిగి ఆయనదగ్గర్నుంచి ఉత్తరా లొస్తున్నాయని నా చేత అబద్ధంకూడా ఆడించి- లోపల- అయ్యో, మూర్ఖమానవుడు- నాకూ జడ్జీగారికీ ఏదోగాఢమైన అనుబంధం వుందనుకొని ఎంతమోసపోతున్నాడు- అన్నజాలినే కాక, ఈ వయసుమళ్ళిన ధక్కామొక్కిలుతిన్న కోర్టు హెడ్గుమస్తాని సుళువుగా టోపివేస్తున్నానన్న గర్వం కూడా నాకుకలగజేస్తూనే వున్నాడు. ఉపయోగం లేదని అనుకోడానికి వీల్లేదు. ఆయన తల్చుకుంటే నాకు తెలిసిన వారెవరైనా కేసు, తీర్పు చెప్పించడానికి కాకపోయినా వాయిదా వేయించడానికి అవకాశం లేకపోలేదు.

* * *

నీకివాళ వొక చిత్రమైన వ్యక్తిని చూపిస్తాను రమ్మని సుబ్బారావుని బజారుకి లాక్కెళ్ళాను

రంగనాథదాసుగార్ని నామిత్రుల్లో చాలామందికి చూపించేను విన యంతో ఆయన నమస్కారం చెయ్యడం, అసందర్భంలో మార్చి డయ్యే మర్యాదలు గమనించి మా మిత్రబృందం చాల ఎంజాయ్ చేసేం—

సెంటర్లో నిలబడ్డాం. కాసేపటికి ఆయన వచ్చాడు; దూరంనుంచే చిరునవ్వు విసురుకుంటూనూ. మామూలు నమస్కారాలు కాగానే

"జడ్డీగారిదగ్గర్నుంచి. విసురుకుంటానూ. మామూలు నమస్కారాలు కాగానే "జడ్జీగారి దగ్గర్నుంచి ఉత్తరం వొచ్చిందండోయ్ యివాళ! అన్నాను ప్రగల్భంగా.

"అల్లాగాండి. కులాసాగా వున్నారుకదా." అనిఅంతలోకే మరింతగా ఆహ్లాదం పొందడానికి ఏమొచ్చిందో, బాగా ఆత్మీయంగా అయిపోతూ" మీతో తీరిగ్గా మాట్లాడాలి ఇంటికి రమ్మనిసెలవా?" అన్నాడు.

"ఏమిట డోయ్, అంతముఖ్యమైనవిషయం?"

"మరేమీ లేదు.... అసలెన్నాళ్ళనుంచో మిమ్మల్ని రిక్వెస్ట్ చేద్దామనుకుంటున్నాను తమరేమంటారో అని జంకుతూ వెనకాముందూ. ఆలోచిస్తున్నానండీ— అని వినయంలోంచి చనువులోకి వచ్చేశాడాయన.

"చెప్పండి మరేం ఫరవాలేదు. ఇక్కడ పైవాళ్ళెవరూ లేరు. ఇతను మా డియర్ స్ట్రెండు సుబ్బారావు. పొగాకు ఇనస్పెక్టర్గా పనిచేస్తున్నాడు....

....చెప్పండి జడ్జీగారితో ఏదైనా అన్నాను, కొద్దిగా దర్పంతో "జడ్జీగారితో కాదండీ— తమతోనే—" అని ఆయన అనగానే, నాకున్న కొద్దిపాటి భయం పోయింది.

"అదికాదు. చెప్పండి; ఏదన్నా ట్రాన్స్ఫరో ప్రొమోషనో— ఇలాంటి వేవయినా మీరుగా అడిగితే ఇవ్వడంసంగతలా వుంచి ఇన్ఫర్మేషను చెప్పరు. అంతేగా. నేనున్నంత కాలం మీకలాంటి భయంఅక్కర్లేదు అప్పరాల్! మీరు పెద్దవారు. మనం పరిచయస్తులం; వొక అర్థికతరగతికి చెందిన వాళ్ళమున్నూ. నేనుమీకేదేనా చెయ్యొచ్చు; నాక్కావలసింది మీచేత చేయించుకోవచ్చు ఇందులో మొహమాట పడవలసిందే

మీ లేదు!" అన్నాను; ఇంకా బాబు సరిగ్గా...

"ఎంతమాటన్నారండీ! తమ రన్నది కరెక్టు! పెద్దవారితో పరిచయం వున్నా సరే ఏదైనా ఇలాంటి సంగతిని తెలియగానే అబ్బే, లేదండీ; మేంచెబితే వారువినరండి అంటూ తప్పుకుంటారేగాని మీలాగ ఉదారంగా ముందుకొస్తారా!- అందరూ మీలాంటి వాళ్ళయితే యెంత బాగుపడేదండి, దేశం!" అన్నాడాయన చేతులూ మొహమూ బాగా ఆడిస్తూను.

నేనుముందు ఆయనవేపు, తరవాత మాసుబ్బారావు వేపుగర్వంగా చూశాను. "గనక-మీరు జంక కుండాచెప్పేసెయ్యండి!" అన్నాను " కావాలంటే జడ్జీగారిదగ్గిరికి మీపని కోసం నేస్వయంగా వెళతాను!"

"అదేంకాదండి- అసలు నాకూ చెయ్యవలిసిం దేమీలేదు............ తమరే-.... మీరెక్కడా ఇన్‌షూర్ చెయ్యలేదుటగా. అధమపక్షం వో ఐదువేలకి- ఒకచిన్న పాలసీతీసు కోవాలి!"

"అబ్బే-"

"తమరలాగంటే కుదరదు. వో అయిదువేలకి తీసుకోండిసార్....... అః యెంత? క్వార్టర్‌కి అరవైలోవ పడుతుంది" అని ఆయన బ్యాగ్ లోంచి ఏవో సరంజామా పైకి తీస్తున్నాడు.

"చూద్దాం లెండి....అవసరం వొచ్చినప్పుడు" అన్నాను; వొక్క సారిగా గర్వపు అంతస్తుల్లోంచి దూకలేక.

"తమసంగతి నాకు తెలుసుబాబూ. చూద్దాం అన్నారూ అంటే చేద్దాం అన్నట్టే. తమరంత ఉదారస్వభావులని నాకు మొదట్నుంచీ తెలుసు........కాని అవసరంవొచ్చినప్పుడు చేద్దాం అని సెలవిచ్చారే- అవసరం మనకిచెప్పివస్తుందా బాబూ!"

[మృత్యువు మనకి చెప్పివస్తుందాయనా-అని వినబడిందినాకు] హడిలిపోయాను

ఆయనమళ్ళా అందుకున్నాడు. జడ్జీగారు బహుపెద్దమనిషి! వారి దయవల్ల పెన్షన్ పేపర్సు తొరగానే సెటిలయిపోయాయి కాని రోజులు గడవటంచాలా దుర్లభంగావుంది స్వామీ! ఏదో ఇలామీచేతా మీచేత

ఇన్సూరెన్సు చేయించితే కొంత యిదిగా వుంటుంది కదా అని చేపట్టానిది. మీరో వెయ్యి మీరో వెయ్యా చేస్తే అదేమాకు పదివేలు!"

"పెన్షన్ పేపర్సేమిటి?" అన్నాను

"అయ్యో తమకు తెలీదా యేమిటి నేను రిటైర్తినాలుగు నెల్లు కావస్తూందిగా, నా పెన్షన్ పేపర్సు ఏడాది నించీ తెలాతోకాలేక తగలడుతూ వుంటే జడ్జిగారు నారాయణమూర్తి లాగ అడ్డుపడి వాటికి వీరికిరాసి పెన్షన్ శాంక్షన్ చేయించారు. అంత గొప్పహృదయం గలవారి స్నేహితులు; తమరు నన్ను వేరేవిధంగా చూస్తారా?

......రేపు దర్శనం చేసుకుంటా లెండి పొద్దుటపూట ఖాళీగానే వుంటారుగా." అని ఆయన హడావుడిగా వెళ్ళాడు

[అదా సంగతి! రిటైరయిపోడం, ఇన్సూరెన్సు ఏజెన్సీ తీసుకోడం- ఇన్స్టాట్యూయా? అందుకా ఈ పలకరింపులూ నమస్కారాలూను!

అని బెంగ పట్టుకుంది నాకు.

ఈయన నాకు పరిచయస్తుడని తెలిస్తే- సంగతిదని తెలిస్తే- స్వామి త్రిబ్బూదం నన్ను బతకనిస్తారా?

అయ్యో నాకింకేది దారి?

జడ్జిగారిదగ్గిరికి పరిగెత్తి నాకున్న నోమాటుదువ్వి ఆయనకి నమస్కారం చెప్పి బంధువులదగ్గర్నుంచీ స్నేహితులదగ్గిర్నుంచీ ఉత్తరాలొస్తున్నాయో తేదో భోగట్టాచేసి- ఈపూర్నించి ఎక్కడికేనా ట్రాన్స్ఫర్ చేయించమని అడగడం వొక్కటేదారి—

"ఏడీ సుబ్బారావూ, పోదాం". అని ఇటుతిరిగాను అతనక్కడ లేడు ఒకరిద్దరు ఉలిక్కిపడి చూసి వెంటనే నవ్వుకున్నారు.


# యువ జగతి

(పక్షపత్రిక)

(ప్రతినెల 1,15తేదీలలో వెలువడును)

సంపాదకులు:

కవుల ఆంజనేయశర్మ

సం॥రచందా: రు 5-00

అర్ధసం॥ర చందా: రు 3-00

విడిసంచిక: 25పైసలు.

కార్యాలయం: కొడుకులవారిలేన్

అనకాపల్లి 531001